# ఒక రకం పెళ్ళి



ధనికొండ రవిప్రసాద్

జూనియర్ లాయర్ చంద్రశేఖరం, కొత్తగా ప్లీడర్ గుమస్తాగిరి నిర్వహిస్తున్న భాస్కరం కోర్టు ఆవరణలో నిల్చుని సిగరెట్లు తాగుతూ బఠాణీలు నములుతున్నారు. ఇంతలో లా కాలేజ్ లెక్చరర్ జయప్రద కనిపించింది, అందమైన మేకప్‌తో! "కమాన్ డాలింగ్!" అంటూ పిలిచాడు భాస్కరం. కొరకొరా చూస్తూ వెళ్ళిపోయింది జయప్రద.

"నీకూ ఆవిడకీ మధ్య కేసేమిటయ్యా!" అడిగాడు లాయర్ శేఖరం.

"అదొక పెద్ద విషాదం. ఆమె కాపరానికి రాదు. కోర్టేమో విడాకులు మంజూరు చెయ్యలేదు. చస్తున్నా" అన్నాడు భాస్కరం.

"ఆవిడ నీ భార్య అనటానికి ఎవిడెన్స్ ఏమిటి? రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నావా?"

"లేదు."

"హిందూ మ్యారేజ్ ఏక్ట్ ప్రకారమా?"

"అది చెప్పటం చాలా కాంప్లికేటెడ్ కాని ఎవిడెన్స్ ఏక్ట్ మరియు అడ్జర్న్‌మెంట్ ఏక్ట్ (అంటే వాయిదాల చట్టం) ప్రకారం అని చెప్పగలను" అన్నాడు కుర్రగుమాస్తా.

తల దిమ్మెక్కిపోయింది కుర్ర లాయర్‌కి. "ఈ చట్టాల ప్రకారం పెళ్ళేమిటో నా మూడొందల అరవై రోజుల అనుభవంలో ఎక్కడా చూళ్ళేదు" అన్నాడు.

"నాలాంటి గుమస్తా దగ్గిర లాయర్‌గా పని చెయ్యి అనుభవం వస్తుంది" అన్నాడు కుర్ర గుమస్తా.

"ఆవిడ జోలి నీకెందుకయ్యా! నీ దారి నువ్వు చెతుక్కో" అన్నాడు లాయర్.

"నా ప్రేమ వొదులుకోలేక" అన్నాడు భాస్కరం.

"మరి ఆమెకి ప్రేమలేదుగా?"

"అందుకే అనుభవిస్తోంది"

"ఆవిడే అనుభవిస్తుందని నువ్వు వొదులుకోవచ్చుగా"

"వొదులుకోక నేనేమైనా బలవంతంగా కాపురం చేస్తున్నానా? విడాకులివ్వమన్నాగా!"

"విడాకులెందుకివ్వరయ్యా! తేలిగ్గా ఇస్తుంది"

"ఇస్తుందనుకో! కాని ఒక భర్తని వొదిలిన ఆడదానికి అంత తేలిగ్గా పెళ్ళవుతుందా! జీవితాంతం ఆమె ఎలా బాధపడుతుందో అన్నదే నా బెంగ"

"అసలు నీదు నా మొగుడే కాదు. విడాకులడగటానికి నీదెవడంటూ ఎదురు తిరగదా? ఆ నిజం బయట పడితే?"

"నేనావిడ మొగుణ్ణి కాదని ఆమె డిఫెన్స్ పెట్టినా కోర్టులో ఆ నిజం ఋజువవ్వటానికి రెండేళ్ళు పట్టదంటావా? అది తేలేవరకూ ఆమెని నా భార్యగా చెప్పుకుంటూ వుంటా. ప్రస్తుతానికి వాయిదాల చట్టం ప్రకారం మేం మొగుడూ పెళ్ళాలం!"

"అసలావిడ కోర్టుకి రానే రాదయ్యా. రిప్లై కూడా ఇవ్వదు" అన్నాడు లాయర్.

"ఇవ్వకపోతే నా భార్యనని ఒప్పుకున్నట్టేగా. కోర్టువారు ఆమెకి పెళ్ళికాక ముందే విడాకులు మంజూరు చేస్తారు. ఇంకా నయం. తగిన కారణాలు లేవని చెప్పి విడాకుల పిటీషన్ తిరస్కరించి మమ్మల్ని కొన్నాళ్ళపాటు కాపురం చెయ్యమని చెప్పొచ్చుకూడా. ఆమె నా భార్య కాదని నిరూపించుకునేవరకూ ఎవిడెన్స్ ఏక్ట్ ప్రకారం నా భార్యే. మా మొగుడూ పెళ్ళాల సంగతి మధ్యలో నీకెందుకయ్యా?" అన్నాడు భాస్కరం.

"ఏదైనా లా తెలిసిన ప్లీడర్ కంటే లిటిగేషన్ తెలిసిన ప్లీడర్ గుమస్తాయే నయం" అనుకున్నాడు లాయర్ శేఖరం. ◆

▲తాగుబోతు గురునాథం ఇంటికి వచ్చి భార్యతో ఇలా చెప్పాడు –

"నా మీద నుండి వాహనం వెళ్ళినా నాకేమి కాలేదు".

భార్య:– "ఆ!" నేను చాలా అదృష్టవంతురాలినండి. ఇంతకీ ఏంటండి ఆ వాహనం?

గురునాథం:– 'ప్లైట్'

– దుర్గా చందు
తగరపువలస

▲ప్రశ్న: ఎక్స్‌క్యూజ్‌మీ మేడం. మీ (ఫోన్)నెంబర్ చెబుతారా?

జవాబు: 36 24 36.

– సి.ఎం.పి.ఎన్. ప్రమీలా బాలరమేష్,
తిరుపతి

కంగారుగా వచ్చి అన్నాడు కిషోర్ "పదు, మనం లేచిపోతున్నామని మీ నాన్నకి తెలిసిపోయింది. పదు, ట్రైన్ టిక్కెట్లు కూడా దొరకవు"

"కంగారుపడకు కిషోర్. ఇపుడే మా నాన్న టిక్కెట్లు తెచ్చి ఇచ్చి వెళ్ళాడు" చెప్పింది రమణి.

–కె.వి. మధుసూదనరావు,
కాకినాడ

▲ప్రేమించి పెళ్ళి చేసుకున్న రాజు, రాణి కాపురం రెండేళ్ళు పూర్తయ్యింది.

"ఏమండి నేటికి మన పెళ్ళయి రెండేళ్ళు అయింది. ఓ కోడిని తీసుకు రండి. పలావు వండుకుందాం"

"ఎందుకే, మనం చేసిన పనికి దానిని బలిచేయడం."

– కె.వి.ఎం. రావు
గురజనాపల్లి

▲స్పీడుగా పోతున్న బస్సులో ఓ యువకుడు మరో ఆవిడతో

"ఏమండీ! మీరు పట్టుకున్న "పట్టీ" కాస్త వదులుగా పట్టుకోండి!"

"నీకేమయ్యా నా యిష్టం!"

"అది పట్టీ కాదండీ. నా మెడలోని టై!"

– కె.వి.ఎస్. ప్రసాద్
కందుకూరు